**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 213 | బుధవారం, మార్చి 5, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీతో మరోసారి రేవంత్ భేటీ

**ధాన్యం బకాయిలు 1, 468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్రమంత్రికి వినతిపత్రం**


ఢిల్లీ : కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సమావేశమయ్యారు. 2024 25 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ. 1, 468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్రమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343. 27 కోట్లను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక సీఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలని కేంద్రమంత్రిని రేవంత్ కోరారు. సీఎం రేవంత్ వెంట మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్ర మంత్రులను కలుస్తూ తెలంగాణకు సంబంధించిన సమస్యలను విన్నవిస్తున్నారు. తమ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కేంద్ర మంత్రులకు విన్నవిస్తున్నారు.

**నిన్న సీఆర్ పాటిల్‌తో భేటీ..**

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న(సోమవారం) భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం వెంట తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ

(మిగతా 2వ పేజీలో)





## కీలక దశకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్



## 'ఆదిలాబాద్ ఆయువుపట్టును అమ్మేసే కుట్ర'

హైదరాబాద్: ఆదిలాబాద్ కు ఆయువుపట్టు సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అని, దానిని తుక్కుగా అమ్మే కుట్ర బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తోందని, ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీని తుక్కు ఫ్యాక్టరీగా చూస్తున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ తలుచుకుంటే ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీ తెరుచుకోదా? అని ప్రశ్నించారు కేటీఆర్. సిర్పూర్ పేపర్ మిల్లును కేసీఆర్ తెరిపించి నడిపిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రయోజనాలంటే బీజేపీకి పట్టింపులేదన్నారు కేటీఆర్ సీసీఐని పునఃప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమేనన్నారు. బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం అంటూ ఎద్దేవా చేశారు కేటీఆర్. కేంద్ర మంత్రులు అమిత్ షాతో సహా ప్రతీ ఒక్కరూ ఎన్నికల్లో లబ్ధికోసం సీసీఐ తెరుస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు అప్పనంగా అమ్మడానికి సిద్ధమయ్యారని కేటీఆర్ మండిపడ్డారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, అప్పటివరకూ కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకూ అయినా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఉండేవాళ్లకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా: సీఎం చంద్రబాబు

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు**

**టీడీపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ**

**గోదావరి నీళ్ల అంశం ప్రస్తావించిన సీఎం చంద్రబాబు**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు అనంతరం ఈ సాయంత్రం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. నిన్నా మొన్నా ఇంకో విషయం గురించి మాట్లాడుతున్నారు. తెలుగు జాతి అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా... తెలంగాణలో వాళ్లకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా. నేను గోదావరి నీళ్ల బనకచర్లకు తీసుకుపోతానని చెప్పాను. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకుపోవాలన్నది నా ఆలోచన. ఇవన్నీ సముద్రంలోకి వృథాగా పోయే నీళ్లు. సముద్రంలోకి పోయే నీళ్లను నేను సద్వినియోగం చేస్తానంటే... ఒక పార్టీ దీన్ని రాజకీయం చేస్తోంది... వాళ్లు రాజకీయం చేస్తున్నారు కాబట్టి,

(మిగతా 2వ పేజీలో)



## అంబానీ వంతారా పులి పిల్లలతో నరేంద్ర మోదీ

గుజరాత్‌లోని వన్యప్రాణుల రక్షణ, పునరావాసం %డ% సంరక్షణ కేంద్రంమైన 'వంతారా'ను ప్రధానమంత్రి 'నరేంద్ర మోదీ' ప్రారంభించారు. అక్కడ పరిసరాలను సందర్శించారు. అక్కడ పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ఆయన సన్నిహితంగా మెలిగారు. వంతారాలోని వన్యప్రాణుల ఆసుపత్రిని ప్రధానమంత్రి సందర్శించారు. అక్కడ జంతువుల కోసం ఏర్పాటు చేసిన MRI, CT స్కాన్‌లు, ICUలు మొదలైన వాటితో కూడిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. ఆసియాటిక్ సింహానికి MRI చేయడం, హైవేలో కారు ఢీకొట్టిన తర్వాత గాయపడిన చిరుతకు ఆపరేషన్ చేయడం వంటి దృశ్యాలను మోదీ చూసారు. ఆసియాటిక్ సింహం పిల్లలు, తెల్ల సింహం పిల్ల, అరుదైన మరియు అంతరించిపోతున్న జాతి

(మిగతా 2వ పేజీలో)

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు..
# తెలంగాణ ప్రభుత్వానికి,ఈసీకి.. సుప్రీం నోటీసులు




ఢిల్లీ: నేడు సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరిగింది. బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపుల అంశంపై మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25 కి వాయిదా వేసింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన విచారణలో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా ?. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి. ఎంత సమయం కావాలో చెప్పండి. ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు'అని బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం తన వాదనలు వినిపించారు. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడమంటే రాజ్యంగమిచ్చిన విధులను నిర్వహించడంలో విఫలమైనట్లేనని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు విచారణను వాయిదా వేసింది.

**గత విచారణలో**

గత విచారణ సందర్బంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజనబుల్ టైమ్ అంటే ఎంతో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బీఆర్ఎస్ వాదనలు వినిపించింది. ఈ నేపథ్యంలో రీజనబుల్ టైం ఎంతో చెప్పాలంటూ కోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఇక, తెలంగాణలో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలు తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఇటీవలే స్పీకర్ నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం బాలరాజు సహా పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు.. గత వాదనల్లో.. తెలంగాణ స్పీకర్ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తగిన సమయం.. సరైన సమయం.. అంటూ స్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎమ్మెల్యేల పదవీకాలం ముగిసేదాకా ఆగుతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్లపై పూర్తి వాదనలు విన్నాకే 'ఆ సరైన సమయం'పై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్‌కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని తెలిపింది. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనుందా అనే ఆసక్తి నెలకొంది. ఇంతకు ముందు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.




## 'గాంధీ'లో డ్యూటీకి
## డాక్టర్ల డుమ్మా.. మంత్రి రాజనర్సింహ సీరియస్

హైదరాబాద్: గాంధీ ఆసుపత్రిలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆకస్మికంగా పర్యటించారు. నేరుగా ఔట్ పేషెంట్ వార్డుకు వెళ్లి, ఓపీలో ఉన్న పేషెంట్లతో మంత్రి మాట్లాడారు. డాక్టర్ల హాజరుపై షీట్ తెప్పించుకుని పరిశీలించిన మంత్రి.. ముందస్తు సమాచారం లేకుండా డ్యూటీకి గైర్హాజరైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఓపీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి.. షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూపరింటెండెంట్, డీఎంఈని ఆదేశించారు. ఓపీ, ఐపీ, ఎంసీహెచ్, ఐవీఎఫ్, ఓపీ డయాగ్నస్టిక్ సర్వీసెస్, స్కానింగ్ వార్డులను మంత్రి పరిశీలించారు. ఐవీఎఫ్ సేవల్లో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి.. సంబంధిత డాక్టర్లకు షోకాజ్ ఇవ్వాలని డీఎంఈని మంత్రి ఆదేశించారు. %గైర్హాజరైన వైద్యులపై చర్యలు తీసుకుంటామని.. మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. డ్యూటీ సమయంలో డుమ్మా కొడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పేదలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. 400 ఎకరాల వేలంపాట




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలిలో 400 ఎకరాల వేలంపాటకు నోటిఫికేషన్ విడుదల చేసింది. కన్సల్టెంట్ నియామకానికి టెండర్లు పిలిచింది. ఈ నెల 15 వరకు బిడ్ దాఖలుకు గడువు ఇచ్చింది. కాగా, భూముల అమ్మకానికి రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తోందంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, హరీష్‌రావు ఆరోపించారు. రూ. 30 వేల కోట్ల విలువైన భూములు అమ్మేందుకు యత్నిస్తున్నారు. నాడు భూములు అమ్మొద్దని రేవంత్ సుద్దులు చెప్పారు. పీసీసీ చీఫ్‌గా ఒక మాట.. సీఎం రాగానే మరో మాట అంటూ హరీష్‌రావు దుయ్యబట్టారు. ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి అని, తెలంగాణ జాతి సంపద అని, ఆ భూములను అమ్మితే భవిష్యత్తులో స్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందంటూ పీసీసీ అధ్యక్షుడి హొదాలో రేవంత్ మొసలి కన్నీరు కార్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రభుత్వ భూములను అమ్మబోంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించి మూడు నెలలైనా గడవక ముందే విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారంటూ కాంగ్రెస్ సర్కార్‌ని హరీష్‌రావు నిలదీశారు.

## బెంగుళూరు ఎయిర్‌పోర్ట్‌లో
# కన్నడ నటి అరెస్ట్



బెంగుళూరు: బెంగుళూరు ఎయిర్‌పోర్టులో భారీగా బంగారాన్ని పట్టుకున్నారు. కన్నడ హీరోయిన్ రాన్యారావును గోల్డ్ స్మగ్లింగ్ కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. దుబాయ్ నుంచి బెంగుళూర్‌కు 14 కేజీల బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తుండగా డీఆర్ఐ అధికారులకు పట్టుబడ్డారు. రాన్యారావును అధికారులు ప్రశ్నిస్తున్నారు. కాగా, అధికారులకు తాను డీజీపీ కూతురినంటూ రన్యారావు చెప్పినట్లు సమాచారం. తరచుగా దుబాయ్ వెళ్లే రన్యారావు.. ఈసారి కూడా వెళ్లి మార్చి 3వ తేదీ రాత్రి తిరిగి దుబాయ్ నుంచి వచ్చింది. బెంగుళూరు ఎయిర్ పోర్ట్‌లో అనుమానంతో ఆమెను అధికారులు చెక్ చేయగా, స్మగ్లింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆమె దుస్తులలో 14.8 కిలోల బంగారం బయటపడింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ దాదాపు రూ.12 కోట్లు ఉంటుందని అంచనా. కాగా, కన్నడలో సుదీప్‌తో మాణిక్య సినిమాలో రాన్యా నటించింది.

## తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడు..
# ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: పదకొండు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించామని.. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు ప్రకటిస్తామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. మరో వారం, పది రోజుల్లో మన రాష్ట్ర అధ్యక్షుడి నియామకం పూర్తవుతుందన్నారు. దక్షిణాది వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి అని ఎక్కడా చర్చ లేదని ఆయన పేర్కొన్నారు. "డీపీఆర్ సర్వే సక్రమంగా చేయకపోతే ట్రిపుల్ ఆర్ వెనక్కి వెళ్తుంది. బీఆర్ఎస్ చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తే ఎట్లా?. బీసీల్లో పది శాతం ముస్లింలను కలపకపోతే ఆమోదిస్తాం. కుల గణన తప్పుల తడకగా ఉంది. సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదు. జన గణన చేసిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ ఖరారు చేస్తారు. దక్షిణాదిలో ఒక్క పార్లమెంటు సీటు తగ్గదని ప్రధాని చెప్పారు. 2011తో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గింది. జనాభా తగ్గినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్లు తగ్గవు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 153 అసెంబ్లీ సీట్లు తెలంగాణాలో పెంచుకోవచ్చని పొందుపరిచారు" అని లక్ష్మణ్ చెప్పారు.



## కీలక దశకు
## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్

నాగర్ కర్నూల్/మహబూబ్‌నగర్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో మరో ముందడుగు పడింది. సహాయకచర్యలకు ఆటంకంగా ఉన్న బురద, శిథిలాలు తొలగించేందుకు కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరించారు. దీంతో సహాయక చర్యలు వేగవంతం కానున్నాయి. టన్నెల్‌లో 11 రోజుల క్రితం గల్లంతైన 8 మంది కార్మికుల జాడ కనుగొనేందుకు సహాయక చర్యలు ఎలాంటి ఆటంకం లేకుండా సాగనున్నాయి. త్వరలో తప్పిపోయిన వారి ఆచూకీ దొరుకుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత నెల 22న జరిగిన ప్రమాదంలో తప్పిపోయిన వారి ఆచూకీ కోసం 11 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఇండియన్ ఆర్మీ, నేవీ, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే, ర్యాట్‌హోల్ మైనర్స్, ఎన్జీఆర్ఐ ఇలా 12 విభాగాలకు చెందిన దాదాపు 650 సభ్యులతో నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికీ ఆచూకీ లభించకపోవటంతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీతో మరోసారి రేవంత్ భేటీ

రాహుల్ బొజ్జా ఉన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం, భీమా ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ స్టేజి -2కు సంబంధించి భూసేకరణ, వివాదాలు 18,189 కోట్ల రూపాయల పెండింగ్ పనులు గురించి రేవంత్ చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా కృష్ణా జలాల అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి వివరించారు. దీనిపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా జలాలను ఏపీ అన్యాయంగా తరలించుకుపోతోందని, ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశం అనంతరం పేర్కొన్నారు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు.

## తెలంగాణలో ఉండేవాళ్లకు కూడా
## విజ్ఞప్తి చేస్తున్నా: సీఎం చంద్రబాబు

తాము కూడా చేయకపోతే వెనుకబడిపోతామని మరో పార్టీ కూడా రాజకీయం చేస్తోంది. ఇది మంచిది కాదు. నేను ఎప్పుడూ ఒకటే చెబుతాను... తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల కోసం పెట్టిన పార్టీ. ఒక యుగపురుషుడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ ఇది. ఆరోజు, ఈరోజు తెలుగు జాతి కోసం పనిచేస్తున్నాం. విభజన రోజు కూడా ఇదే మాట చెప్పాను... రెండు ప్రాంతాలు రెండు కళ్లు అని చెప్పాను... ఇద్దరికీ సమన్యాయం చేయాలని చెప్పాను. సముద్రంలోకి పోయే నీళ్లను మళ్లించుకుంటామంటే... మీకు ఆ హక్కు ఎక్కడుంది అంటున్నారు. ఉదాహరణకు కాళేశ్వరం ప్రాజెక్టు ఉంది.... నేను ఎప్పుడూ వ్యతిరేకించలేదే! ఆ ప్రాజెక్టును నేను స్వాగతించాను. గోదావరిపై మీరు ప్రాజెక్టులు కట్టుకోండి... నీళ్లు తీసుకోండి... గోదావరి ఒక్కటే తెలుగు జాతికి శ్రీరామ రక్ష. 1000 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి పోతుంటే సద్వినియోగం చేసుకుంటే తప్పెలా అవుతుంది? నా కోరిక ఇదొక్కటే కాదు... గంగా-కావేరి నదులు అనుసంధానం చేయాలి. మోదీ కంటే ముందు అప్పటి ప్రధాని వాజ్ పేయి టాస్క్ ఫోర్స్ కూడా వేశారు. రాజకీయ నాయకులకు పాజిటివ్ థింకింగ్ ఉండాలి... ఇవాళ మోదీ ఉన్నారు... సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా వచ్చారు. ఆయన దేశాన్ని నడిపిస్తే, తెలుగు జాతిని అగ్రస్థానం దిశగా నేను నడిపిస్తా" అని చంద్రబాబు వివరించారు.


## అంబానీ వంతారా
## పులి పిల్లలతో నరేంద్ర మోదీ

చిరుతపులి పిల్ల, కారకల్ పిల్ల వంటి వివిధ జాతులతో సరదాగా గడిపడమే కాకుండా.. వాటికి పాలు పట్టించడం వంటివియు కూడా మోదీ చేశారు.

**వంతారా వణ్యప్రాణి సంరక్షణ కేంద్రంలో ప్రధాని మోదీ పర్యటన**

వంతారా కేంద్రంలో.. రక్షించబడిన జంతువులను వాటి సహజ ఆవాసాలను దగ్గరగా ప్రతిబింబించే ప్రదేశాలలో ఉంచారు. ఇక్కడ ఆసియాటిక్ సింహం, చిరుత, ఒక కొమ్ము గల ఖడ్గమృగం, జిరాఫీ, చింపాంజీ, ఒరంగుటాన్, హిప్పోపొటామస్, మొసళ్ళు, ఏనుగులు, పెద్ద పాములు మొదలైన జంతువులను మోదీ చూసారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆసుపత్రి అయిన ఏనుగుల ఆసుపత్రిని కూడా ఆయన సందర్శించారు. జంతువులను వీక్షించడమే కాకుండా.. వాటికి సేవ చేస్తున్న వైద్యులు, సహాయక సిబ్బంది, కార్మికులతో ప్రధానమంత్రి సంభాషించారు. వంతారాలో 2,000 కంటే ఎక్కువ జాతులు.. రక్షించబడిన, అంతరించిపోతున్న 1.5 లక్షలకు పైగా జంతువులు ఉన్నాయి.

## తెలంగాణ: కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్



కరీంనగర్: తెలంగాణలో కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్‌లో ఇప్పటివరకు 2లక్షల 10వేల ఓట్లను విభజించారు. వీటిలో సుమారు 21వేల ఓట్లు చెల్లుబాటు కాలేదని అధికారులు తెలిపారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ తుది దశకు చేరుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుమారు ఒక లక్ష 89 వేల ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. ఇంకా 40వేల ఓట్లు విభజన చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటల నుండి మొదటి ప్రాధాన్యత ఓట్లను కౌంటింగ్ చేసే అవకాశం ఉంది.




## అన్న క్యాంటీన్ స్ఫూర్తి తో పేదలకు అన్నదానం చేసిన టీడీపీ నాయకులు

జనసముద్రం న్యూస్,గాజువాక,సింహాచలం(వైజాగ్ సిటీ), మార్చ్ 4,

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు,యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు గారి స్ఫూర్తి అసిస్సులతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ కూటమి ప్రభుత్వం ఆద్వర్యంలో పేద ప్రజల ఆకలి తీర్చుడమే ప్రధాన లక్ష్యంగా ఏర్పడిన అన్న క్యాంటీన్లా స్ఫూర్తి తో తాము కూడా పేద ప్రజల ఆకలి తీర్చే కార్యక్రమాన్ని చేయాలి అని సంకల్పించి టైకూన్ ఇంజనీర్స్ సంస్థ అధినేత ల్లో ఒకరైన కఠారి రవికృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకురాలు ప్రముఖ న్యాయవాది శ్రీమతి కఠారి సునీత,కాంట్రాక్టర్ ,సామాజిక కార్యకర్త,,టీడీపీ నాయకులు,పులిచెర్ల ఫణి కుమార్ యాదవ్, ఎల్ ఐ సి ఆఫ్ ఇండియా ఛైర్మన్ క్లబ్ మెంబర్ పులిచర్ల సతీష్ బాబు,ఆర్ ఎన్ కళ్యాణ్ రాజ్(అడ్వకేట్)ల గారి ఆద్వర్యంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం గా భావించి సింహాచలం ప్రాంతంలోని బంగారు తల్లి వృద్ధశ్రమం లో ఆశ్రయం పొందుతున్న పేద వృద్దులకు రెండు పూటలా తమ యొక్క స్వంత నిధులతో భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పులిచర్ల ఫణి కుమార్ యాదవ్ చెప్పారు,,ఇటువంటి కార్యక్రమాలు వలన పేద వృద్ధుల్లో నీ కళ్ళలో కనిపించే ఆనందం తమకు ఎంతో సంతృప్తి నీ ఇస్తుందని కఠారి రవికృష్ణ,సునీత దంపతులు చెప్పారు,,ఇదే కార్యక్రమం స్ఫూర్తి తో తమ యొక్క టీం ముందు ముందు కి మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తుందని పులిచర్ల సతీష్,కళ్యాణ్ రాజ్ చెప్పారు,



## జివిఎంసి కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నాకు సిద్ధం అవ్వండి

### టి. నూక రాజు ఉరుకూటి రాజు పిలుపు

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,మార్చ్4

ఆప్కాస్ రద్దు, ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు పర్మినెంట్ కావాలి అని డిమాండ్ సాధన కోసం మార్చి 5న విజయవాడలో మున్సిపల్ కార్మికుల మహా ధర్నా రాష్ట్రంలోని 123 మున్సిపాల్టీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు /ఔట్ సోర్సింగ్ పారిశుధ్యం, యుజిడి, వాటర్ సప్లై, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన 48 వేల మంది కార్మికులను ఆప్కాస్ నుండి తొలగించి ప్రైవేట్ఏజెన్సీ లకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ కార్మికులందరినీ పర్మినెంట్ చెయ్యాలనే డిమాండ్ సాధన కోసం ఈ నెల 5 వ తేది విజయవాడ అలంకార్ సెంటర్ లో గల ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న మహా ధర్నా లో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చెయ్యాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విశాఖ జిల్లా కమిటీ నిర్ణయం జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో విశాఖపట్నం జివిఎంసి జోన్ 1 టు 8 కార్మికులు ప్రయాణంకు శ్రీకారం చుట్టారు. గొలగాని అప్పారావు, (జనరల్ సెక్రెటరీ గాజువాక) ముద్దాడ ప్రసాద్, జే.అర్. నాయుడు, శీర రమణ, తదితరులు ఫాలోయింగ్.



## మాచర్ల లోని పలు దుకాణాల్లో మున్సిపల్ అధికారుల సోదాలు

జనసముద్రంన్యూస్, మార్చి 4, మాచర్ల.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పలు దుకాణాల్లో మంగళవారం పురపాలక సంఘ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పురపాలక సంఘ పరిధిలో ప్లాస్టిక్ సంచులను నిషేధించటం జరిగిందని, దానిలో భాగంగానే మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో దొరికిన ప్లాస్టిక్ లగేజీ కవర్లను చించి వేసి స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న షాపులకు 1000/- జరిమానా విధించటం జరిగింది.



## రహదారి ఆక్రమణలు తొలగింపు...

జనసంద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 4రహదారులను ఆక్రమించి ప్రజలకు ఇబ్బంది కలిగేలా చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం అని చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ డి.పావని హెచ్చరించారు .చింతలపూడి బై పాస్ రహదారిలో ఉన్న పలు బడ్డి దుకాణాలను తొలగించాలని ఆదేశించారు.అందులో భాగంగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ వెంకట్ బ డ్డి దుకాణాల విద్యుత్ సర్వీసు ను తొలగించారు.ఆక్రమణ దారులు ఆక్రమణలు స్వతహాగా తీసివేయక పోతే నగర పంచాయతీ తరుపున తొలగిస్తాం అని అన్నారు.డ్రైన్ లాపై ఏటువంటి నిర్మాణాలు జరప రాదు అని,రహదారి ఆక్రమణ చేసి తోపుడు బండ్లు పెట్టరాదు అని కమిషనర్ పావని అన్నారు.

## కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి కట్టిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుపై చర్య తీసుకోవాలి

### బి.వై.ఎస్ పునీత్ కుమార్ సబ్ కలెక్టర్ ఏవో కు వినతి పత్రం.

జనసముద్రం న్యూస్ మదనపల్లి, 4 మార్చి 2025:

మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ ఏవోకు వినతి పత్రం అందజేసిన బి. వై.ఎస్.అధ్యక్షుడు పునీత్ కుమార్ కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి కట్టిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ....సమ్మర్ స్టోరేజ్ లు మరియు హంద్రీనీవా కాలవల నందు నీటి సరఫరా కొరకు చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తుండడంపై బహుజన యువసేన బివైస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వం వారు హంద్రీనీవా కాలువల ద్వారా నీటిని సరఫరా చేసి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నిలువు చేసి త్రాగునీరుకు, మరియు సాగునీరుకు కొరత లేకుండా నీటిని అందించాలని ముఖ్య ఉద్దేశంతో హంద్రీనీవా కాలువలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణాలు చేపట్టారని మదనపల్లి నియోజకవర్గ పరిధిలో చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరియు వలసపల్లికి చెందిన గుట్ట కిందపల్లె లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు దాదాపు 20 సంవత్సరాల క్రితం నిర్మాణాలు చేపట్టిన ఈరోజుటికి నిర్మాణాల ప్రక్రియ గాని, నీటి సరఫరా ప్రక్రియ గాని జరగకపోవడంతో ఈరోజు స్థిదిల్లా స్థితికి చేరిన పరిస్థితి నెలకొందని, 2004 వా సంవత్సరం నుండి ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజలకు మరీ ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే, హంద్రీనీవా కాలువలుగని, సమ్మర్ స్టోరేజీలను గాని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వాలు వ్యవహరించడం చాలా బాధాకరమని పునీత్ అన్నారు, ఇటీవల హంద్రీనీవా కాలువల పరిస్థితి గురించి సంబంధిత నాయకులకు అధికారులకు ఫిర్యాదు చేయగా వారు హంద్రీనీవా ఇప్పుడున్న వాటికంటే వెడల్పు చేయాలని, ఆ పనులు పూర్తయ్యాక నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు అన్నారు, అధికారులు నాయకులు కేవలం నిర్లక్ష్యంతో కాలయాపన చేయడానికి వెడల్పు చేయాలని చెప్తూ ప్రజలను రైతులను మోసం చేస్తున్నారని



పునీత్ అన్నారు.హంద్రీనీవా కాలువ ద్వారా నీరు సమ్మర్ స్టోరేజ్ కు సరఫరా చేసి, నీటి నీటి ఎడద లేకుండా ప్రజలకు మరీ ముఖ్యంగా రైతు భూమి సాగు చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని, వచ్చే వేసవికాలంలో నీటి అవసరం ప్రజలకు మరియు రైతులకు ఎంతగానో ఉంటుంది కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమ్మర్ స్టోరేజ్ లు మరియు హంద్రీనీవా కాలువలపై నిర్లక్ష్యం వహించకుండా, నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని పునీత్ అన్నారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలు మరియు రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని పునీత్ అన్నారు, ఈ కార్యక్రమంలో bys నాయకులు జీలని,శ్రీనివాసులు,అది, నవీన్, జగదీశ్, ద్వారకా, వినయ్, ఉదయ్, జెస్వంత్, కిరణ్, వేణు తదితరులు పాల్గొన్న BYS





## పందలపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ భద్రతా దినోత్సవం

జనసముద్రంన్యూస్: బిక్కవోలు,మార్చి:04తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ భద్రత దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారధ్యంలో వ్యాయామదర్శకులు లయన్ ద్వారంపూడి యువరాజారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ భద్రత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థుల చేత రహదారి భద్రత ప్రతిజ్ఞను యువరాజారెడ్డి చేయించారు. విద్యార్థులకు ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, వాహనాలు నడిపేటప్పుడు,రోడ్డుపై నడిచి ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి వివరించారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలనివిద్యార్థులకు తెలియజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయల ప్రతినిధి కర్రి వీర్రెడ్డి, టి. జయకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వల్లీశా వెంకటరమణ, శ్రీనివాస్, నాగబాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## శ్రీ చైతన్య స్కూల్ లో సైన్స్ఎగ్జిబిషన్

జనసముద్రంన్యూస్:అనపర్తి నియోజకవర్గం అనపర్తి గ్రామంలో




శ్రీ చైతన్య స్కూల్ లో నేసనల్ సైన్స్ దినోత్సవన్నీ పురస్కరించుకొని సైన్స్ ఎక్సపో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకీ ముఖ్యఅతిధిగా యూ, వెంకటేశ్వరరావు (ఎమ్ ఎస్ సి ఫిజిక్స్ ప్రొఫీసర్ గవర్నమెంట్ కాలేజ్ )విచ్చేసి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులు సందర్శించి విద్యార్థులలో సైన్స్ మీద నైపుణ్యాన్ని పెంపొందించాలి అని ప్రతీ సంవత్సరం ఇటువంటి కార్యక్రమంలు నిర్వహించడం చాలా అభినిందంచతగ్గ విషయం అని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వి.రత్నాజీ, డీన్ .వై.రాజు ప్రైమీరీ ఇంచార్జి విష్ణు మేడం తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డును ఆక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

సిపిఐ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లి మండలం ఎర్రగుడి గ్రామం పరిధిలోని ఎర్రప్ప గారి పల్లె రోడ్డును ఆక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన ఊరి ప్రజలు మరియు సిపిఐ రాయచోటి కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు వివరాల్లోకి వెళితే ఎర్రప్ప గారి పల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న భూమి దారులు రోడ్డు ఆక్రమించడం వలన ఆ ఊరి ప్రజలు వేరే ఊరికి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని వాహనాలు వెళ్ళాలన్నా చాలా ఇరుకుగా ఉందని ప్రజలు వాపోతున్నారు ఊరి ప్రజలు అందరూ కలిసి సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేసి మాకు న్యాయం చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగినది

## సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలకు పుట్టపర్తికి రావాలని కెనడా మాజీ మంత్రికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆహ్వానం

### - కెనడా మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 04:-



కెనడా సాంస్కృతిక భౌగోళికా మహిళా సాధికారత మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.విజయవాడ లో అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం అసెంబ్లీ హాల్ కు విచ్చేసిన కెనడా సాంస్కృతిక మహిళా సాధికారత మాజీ మంత్రి లీల సాహిర్ అహమద్ ను ప్రత్యేకంగా కలిశారు. సందర్భంగా పుట్టపర్తి కెనడా మాజీ మంత్రిని పుట్టపర్తి సాయిబాబా దర్శనార్థం రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు.2025 నవంబర్ లో జరిగే శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ శత జయంతోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు.ప్రపంచవ్యాప్తంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మానవాళికి అందిస్తున్న వైద్యం,విద్య,త్రాగునీటి వంటి సేవలను ఎమ్మెల్యే కెనడా మాజీ మంత్రికి వెల్లడించారు. పుట్టపర్తి ప్రాంతానికి తప్పకుండా విచ్చేస్తానని సత్యసాయిబాబా అంటే తనకు ఎంతో ఇష్టమని కెనడా మాజీమంత్రి ఎమ్మెల్యేతో పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు

### - భారతీయ జనతా పార్టీ కిషాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 04:-

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో ఇటీవల నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ఈ ఎన్నికల్లో ప్రజలు మరోసారి అభివృద్ధి,ప్రజాసేవనే మెప్పు పొందిన అభ్యర్థులను గెలిపించారని తెలిపారు.కేవలం వారసత్వ రాజకీయాలకు బదులుగా, కష్టపడి పని చేసి ప్రజల్లో విశ్వాసం నెగ్గిన అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇచ్చారని,ఈ విజయాలు దానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ప్రజలు అభివృద్ధి రాజకీయాల పట్ల విశ్వాసం పెంచుకుంటూ, భారతీయ జనతా పార్టీకి విశేషంగా మద్దతు తెలుపుతున్నారని అన్నారు.ప్రతిపక్షాలు ఎప్పుడూ ఈవీఎంలపై ఆరోపణలు చేస్తూ వచ్చాయి. కానీ తాజా ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తిగా బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించగా,అందులోనూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు మరియు ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయం సాధించారని చెప్పారు.దీనిపై ఇప్పుడు ప్రతిపక్షాలు ఏమని చెప్పాలన్నదే ఆసక్తికరమని ఆయన ఎద్దేవా చేశారు.ఈ విజయాల్లో రాష్ట్ర ప్రజల విశ్వాసంతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతకు లభిస్తున్న ప్రజాభిమానమే ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక సహకారం అందిస్తున్నందుకు ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### - టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి

చిన్నమండెం, మార్చి 4:-(జనసముద్రం న్యూస్ ) రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని టిడిపి నాయకులు మౌర్య రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం టౌన్ లో టిడిపి నాయకులు మౌర్యరెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు నీరు సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రాధాన్యత క్రమంలో అవసరమైన ప్రతి గ్రామంలో బోర్లు వేసి పైపులైన్ ల ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో శాశ్వత నీరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# గంజాయి అమ్ముకుని బ్రతికే చెవిరెడ్డి ..!! ఆడవారి పైన నీ ప్రతాపం

**నీ చరిత్ర ఇంటింటికి కరపత్రాలు పంచుతా.. ఎమ్మెల్యే పులపర్తి నానికి, ఉన్నంత దయాగుణం నాకు లేదు**

**చంద్రగిరి ఎమ్మెల్యే పులపర్తి నాని సతీమణి.. "సుధా రెడ్డి".. మీడియావద్ద గర్జించారు**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 4 జన సముద్రం న్యూస్

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం ఎమ్మెల్యే పులపర్తి నాని సతీమణి సుధా రెడ్డి మాట్లాడుతూవచ్చే ఎన్నికలలో చంద్రగిరిలోనే పోటి చేస్తా....వచ్చే ఎన్నికల నాటికి చంద్రగిరి రెండు స్దానాలు అవుతాయి.... ఖచ్చితంగా నీమీదా నేను పోటి చేస్తాను....చంద్రబాబు ఖచ్చితంగా మహిళగా నాకు అవకాశం ఇస్తారు..అవీనితి చేసినా చెవిరెడ్డి చట్టప్రకారం జైలుకు పోతారు.చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద చెవిరెడ్డికి బహిరంగంగా ఫోన్ చేసినా సుధారెడ్డి...గత ఐదేళ్ళుగా ఆడవాళ్ళును అవమానిస్తూ వైసిపి రాజకీయం చేసింది...ఎమ్మెల్యే నానినీ ఎదుర్కొనే ధైర్యం లేక నామీదా ఆరోపణలు చేశారు...చెవిరెడ్డి సతీమణి ఆస్తుల వివరాలను ఇంటింటికి కరపత్రాలు పంచుతాను...వైసిపి సోషల్ మిడియాలో నామీదా పోస్టర్లు వేయించావు....యాభై లక్షలు లంచం తీసుకున్నానని ఆరోపణలు చేయడం కాదు.... ఆధారాలు ఉంటే బయట పెట్టూ...ఐదేళ్ళుగా మఠం భూములను..!! చెవిరెడ్డి దోచుకున్నావు.....మగవాళ్ళు మగవాళ్ళు తో పోరాటం చేయాలీ....నాని మీదా రాజకీయం చేయలేక.. మహిళలైన నామీదా ఆరోపణలు చేస్తున్నాడు...ఎన్నికల అఫిడవిట్లో చెవిరెడ్డి ఆస్తులను తప్పుగా చూపించారు...రేపటి నుండి చెవిరెడ్డి అవినీతి పోరాటం చేస్తాను....ముప్పై సంవత్సరాలుగా చంద్రగిరి గెలవకపోయినా నియోజకవర్గ కార్యకర్తల పార్టీకోసం పనిచేశారు..చంద్రబాబు పెట్టిన బిక్షతో నీకోడుకు బయట తిరుగుతున్నాడు...చెవిరెడ్డి లెక్కల మొత్తం ఆధారాలతో బయటకు తీస్తాం....అరెస్టు చేస్తే....పోలీస్ స్టేషను ముందు దోల్లుదామని రెడి గా ఉన్నాడు...గంజాయి అమ్ముకునే చెవిరెడ్డి కి... నిజాయితీగా ఉన్న మాకు పోలీకా....తుడా నిధులతో వేయించిన చెవిరెడ్డి పేర్లు పూర్తి గా తుడిచేస్తాను...ప్రజలకు కుక్కర్లు ఇచ్చి డబ్బు ఎవరిది.... గంజాయి అమ్మింది కాదా....నానినీ చంపాలని ప్లాన్ వేసినా వ్యక్తి చెవిరెడ్డి..హత్య రాజకీయాల చేసేచెవిరెడ్డి వదిలే ప్రసక్తి లేదు...చెవిరెడ్డి అక్రమాల పై విజిలెన్స్ విచారణ సాగుతోంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన... ఆలపాటి రాజాకు శుభాకాంక్షలు.

**కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతుగా నిలిచారు:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన... ఆలపాటి రాజాకు శుభాకాంక్షలు**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చి. 04.

కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలియజేశారు.గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ...కూటమి ప్రగతికి మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఆలపాటి రాజా అఖండ విజయం సాధించేలా కష్టపడిన టిడిపి – జనసేన – బిజెపి పార్టీల శ్రేణులను ఎమ్మెల్యే రాము అభినందించారు. ప్రతి రౌండ్లో తిరుగులేని మెజార్టీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించడం గొప్ప విషయం అన్నారు.ఈ ఎన్నికలో పట్టబద్రులు మరియు ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ... కూటమి అభ్యర్థికి ఏకపక్షంగా తమ ఓటు వేయడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రజలు,పట్టభద్రుల ఆకాంక్షలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి,ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.

# ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో అనంతపురం గంగమ్మ జాతర విజయవంతం

**గంగమ్మ జాతరకు లక్షల సంఖ్యలో హాజరైన భక్తులు**

**టిడిపి నాయకులు మౌర్యరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, లను సన్మానించిన టెంపుల్ ఈవో, పూజారి**





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ , మార్చి 4:-

లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం గంగమ్మజాతర అత్యంత ఘనంగా, విజయవంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు మండల నాయకులు మదన్మోహన్ ల సహకారం మరువలేనిదని అనంతపురం గంగమ్మ గుడి ఈవో శ్రీనివాసులు, పూజారి దినేష్ కుమార్ లు, పేర్కొన్నారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గంగమ్మ గుడి ఈవో శ్రీనివాసులు, పూజారి దినేష్ కుమార్ లు టిడిపి నాయకులు మౌర్యరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగమ్మ గుడి ఈవో శ్రీనివాసులు, పూజారి దినేష్ కుమార్ లు మాట్లాడుతూ.... గతంలో ఎన్నడూ జరగని విధంగా అనంతపురం గంగమ్మ జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాలలో మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు విశేష సంఖ్యలో హాజరై గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మంచినీరు, భోజన సదుపాయాల కల్పనలో టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ల సహకారం ఎన్నటికీ మరువలేనిదన్నారు. రాబోయే రోజులలో గంగమ్మ జాతర మరింత ఘనంగా నిర్వహించేందుకు వీరి సహకారం ఎంతో అవసరమని వారు తెలిపారు.

# కళాకారుల కార్యనిర్వహణ కార్యక్రమం





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 4

అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి మర్రి చెట్టు కాలనీలో, నవయుగ చైతన్య పార్టీ ఆధ్వర్యంలో కళాకారుల కార్యనిర్వహణ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నవయుగ చైతన్య పార్టీ అధ్యక్షులు, పెద్దన పాడు శివరాం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు , ఆయన మాట్లాడుతూ ఈనాడు మన భారతదేశ ఖ్యాతిని , జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు కళాకారుల నైపుణ్యాన్ని , ప్రేక్షక మహాశయులని ఒకవైపు తిప్పుకునేలా చేసి, ఈ కళా రంగానికి తెలుగుజాతి కీర్తిని చాటి చెప్పే విధంగా వివిధ రకాల కళా రంగానికి చెందిన వారు ఎంతో కృషి చేసి, భారతదేశ విలువలను పెంచుతున్నారు. ఎంతోమంది ఉపాధి అవకాశాలు పొంది మరియు ఆర్థిక అభివృద్ధిని పెంచుతున్నారు. ఇటువంటి కళారంగానికి , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని గుర్తించి , మన దేశ స్థాయిని పెంచాలని ఈ సమావేశం ద్వారా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినిమా లైనటువంటి పుష్ప 2 ,మట్కా కన్నప్ప, OG సినిమా (రాబోవు). గాన కళాకారులు శ్రీమతి చెప్పాలి లక్ష్మీ దేవి కి సంగీత వాయిద్య కళాకారులు శ్రీ జిల్లెల మహాదేవ కి వారు నవయుగ చైతన్య పార్టీ తరఫున వీరు మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆశిస్తూ వారికి శ్యాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ రోజు దేశం మొత్తం మారుమొగుతున్న "రారా నా అందగాడా, మట్కా సినిమా లోని రామాటాకీస్ రోడ్డు కాడ "పాట లతో అలరించినారు. ఈ కార్యక్రమంలో నవయుగ చైతన్య పార్టీ నాయకులు పి. జయరామ్ పి .రామసుబ్బమ్మ ఏపీ ఎన్సీపీ సొసైటీ అధ్యక్షురాలు పి. జయలక్ష్మి . నవయుగ చైతన్య కళాకారుల సంఘం, అధ్యక్షులు జిల్లెల మహదేవ , నవయుగ చైతన్య కళాకారుల సంఘం అధ్యక్షురాలు చెప్పాలి లక్ష్మీ దేవి మరి కొందరు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం గంగదేవిపల్లిలో



దొనకొండ మార్చి 04 జనసముద్రం : అంతర్జాతీయ మహిళదినోత్సవం లో భాగంగా మంగళవారం మండలం లోని గంగదేవిపల్లి గ్రామం లో ఐసిడిఎస్ ఆధ్వర్యము లో మహిళ దినోత్సవం నిర్వహించడం జరిగినది .ఇద్దరు ఆడపిల్లలకు జన్మదినోత్సవం నిర్వహించడం జరిగినది ఆరోగ్యవంతమైన తల్లులకు చిరుదాన్యాలతో అన్ని ఆహార పదార్థాలు తయారు చేసినవి తల్లులకు ఇవ్వడం అయినది కిశోరి బాలికలకు తల్లులకు సిహెచ్ఓ దేవి మాట్లాడుతూ ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం గా వుంటారు అందరు అన్ని పోషకాలు వుండే ఆహారం తీసుకోవాలి అని తెలియపరచినారు ఏఎన్ఎం స్వరాజ్య లక్ష్మి ఆహారం తో పాటు వ్యక్తి గత పరిశుభ్రత ఉండాలి రక్తహీనత రాకుండా ఉండాలి అంటే ఆహారం తో పాటు ఐరన్ మాత్రలు తీసుకోవాలి ప్రతి గర్భవతులు, బాలింతలు తీసుకోవాలి అని తెలియజేయడమైనది అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్ .. అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్.సుభాషిణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు పాలు బాలసంజీవని కిట్ పార్టీఫైడ్ రైస్ దళ్ ఆయిల్ అవి గర్బవతులు బాలింతలు వాడాలి ,ఎక్కువ ఆకుకూరలు తినాలి అని తెలియపరచినారు .యాక్టీవ్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి, అంగన్వాడి కార్యకర్ మదర్స్ పాఠశాలలో అందరు పాల్గొన్నారు



## చిన్నరామయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి

రామాపురం, జనసముద్రం న్యూస్ మార్చి 4:-

రామాపురం మండలం, చిట్లూరు, ఏకిలపల్లె కు చెందిన చింతపిచ్చల చిన్నరామయ్య మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి మంగళవారం టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు చిన్నరామయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.



## ప్రజల సంక్షేమం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం

## - టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి

రాయచోటి, మార్చి 4:-(జనసముద్రం న్యూస్ )

రాయచోటి నియోజకవర్గంలోని ప్రజలు ఎటువంటి సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిడిపి నాయకులు మౌర్య రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మౌర్య రెడ్డి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గా ప్రజలు ఎటువంటి సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని సమస్యల రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## మాతంగి పీఠాధిపతి ఆనంద గిరి స్వాముల స్వామి లక్కిరెడ్డిపల్లెకు రాక

లక్కిడి పల్లె జనసముద్రం న్యూస్ మార్చి 4

లక్కిరెడ్డిపల్లి...శ్రీ శారద లక్ష్మీనరసింహస్వామి హరిహర పీఠాధిపతులు సత్యానంద స్వాముల వారిచేత వేదమంత్రాలతో ఉపదేశం పొంది లక్కిరెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన నూకల రవీంద్ర మాతంగి ఆనంద గిరి పీఠాధిపతులుగా లక్కిరెడ్డిపల్లికు తొలిసారి విచ్చేసిన సందర్భంగా హిందూ భక్తులందరూ పూలమాలలతో సత్కరిస్తూ లక్కిరెడ్డిపల్లి పురవీధుల లో గానా బజానాలతో భక్తులందరూ కలిసి పీఠం వరకు నడిచారు ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులతో పాటు హిందూ బంధువులు, హిందూ భక్తులు పాల్గొన్నారు



## నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

జన సముద్రం న్యూస్ చింతలపూడి మార్చి 4

తడికలపూడి గ్రామంలో నాయి బ్రాహ్మణుల మీటింగ్ లో ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు మాట్లాడుతూ మన దైవం సీఎం చంద్రబాబు నాయుడు మన డిప్యూటీ సీఎం.పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల్లో మన కి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్గా.మన శాంతారామ్ నియమించటం..దేవాలయాల్లో పనిచేసే మనవారికి 15 వేల నుంచి 25 వేలు ప్రకటించడం ప్రతి దేవస్థానంలో నాయి బ్రాహ్మణులు కమిటీలు ఉండాలని నిర్ణయించడం షాపులకు 200 యూనిట్లు కరెంటు ఆదరణ పథకాన్ని ప్రకటించటం చాలా సంతోషంగా ఉందని అలాగే నాయి బ్రాహ్మణులకు ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ బీసీలకు ఏబిసిడి వర్గీకరణ జరగాలని విద్యా ఉద్యోగ రంగాల్లో ఉన్న రిజర్వేషన్ రాజకీయ రంగంలో స్థానిక సంస్థల నుంచి సటసభలు వరకు బీసీలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు దెందులూరు నియోజకవర్గం సాధికార కమిటీ సెక్రెటరీ కొక్కిరిపట్టి సురేష్ నరం సత్యనారాయణ కొప్పాక సత్య నారాయణ చంద్రమౌళి మరి కొంతమంది.నాయి బ్రాహ్మణ లు

# సచివాలయాల్లో మెరుగైన ఆధార్ సేవలు అందించాలి

### పిల్లల ఆధార్ నమోదు శాతాన్ని పెంచాలి

### ఆధార్ నమోదులో తప్పుల శాతం తగ్గాలి

### జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు

రాయచోటి మార్చి 4: (జనసముద్రం న్యూస్)జిల్లాలో ఆధార్ నమోదు శాతం పెంచేందుకు అధికారులు అందరూ సమన్వయంగా కృషి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఓ అధ్యక్షతన జిల్లాస్థాయి ఆధార్ సమీకరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ స్టేట్ రీజనల్ కార్యాలయ సహాయ మేనేజర్ కే దామోదర్ జిల్లాలో ఆధార్ నమోదు ప్రగతి, 0- 5 పిల్లల నమోదు, మొబైల్ బయోమెట్రిక్ యూనిట్లు, నమోదు సందర్భంగా తిరస్కరణకు గురవుతున్న అంశాలు, సాంకేతిక సమస్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ... జిల్లాలో సచివాలయాలు, పోస్ట్ ఆఫీస్ లు, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ మరియు ఇతరత్రా మొత్తంగా 212 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయన్నారు. సచివాలయాలు, పోస్ట్ ఆఫీస్, బ్యాంకులలో ఆధార్ నమోదు శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సచివాలయాల్లో ఆధార్ సేవలు మెరుగు పరచాలన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. 0-5 వయసున్న పిల్లల నమోదు లో దాదాపు 28 వేలకు



పైబడి పెండింగ్ ఉన్నాయని వీటన్నింటినీ నమోదు అయ్యేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా కాలేజీలు ఇంజనీరింగ్ కళాశాలలో కూడా మొబైల్ ఆధార్ నమోదు కేంద్రాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కెవిపల్లి, తంబళ్లపల్లి, వీరబల్లిలలో ఆధార్ కేంద్రాలు లేవని, అక్కడ కేంద్రాల ఏర్పాటుకు బ్యాంకులు ముందుకు రావాలని సూచించారు. ఆధారు నమోదు సమయంలో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఆధార్ ను అప్డేట్ చేసుకోవాలని ఈ మేరకు ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు.

# పకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 4:

పకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలిజిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.మంగళవారం సాయిరాం ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం -ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ శాఖ, ఉధ్యానవన శాఖ,సెరీ కల్చర్,వెలుగు శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు,డిఆర్డిఏ పిడి నరసయ్య,ఉమ్మడి జిల్లాడీపీఎం లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలను అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా మహిళా సంఘాల ద్వారా ముందుకు తీసుకువెళ్లాలని రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం చేకూరే విధంగా సహకారాన్ని అందించాలని అదేవిధంగా మన జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉంటుంది దాని వలన పంటలు వేయకుండా బీడు భూములు అధికంగా ఉంటున్నాయి అలా కాకుండా ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ మహాగని,మునగ,సిల్వర్ ఓక్ చెట్లను పెట్టడం వలన నేలను సూర్య రష్మి పడకుండా ఆర్గానిక్ కార్బన్ శాతం తగ్గకుండా కాపాడుకోవచ్చు ప్రధాన పంటలు వేరుసెనగ కంది చిరుధాన్యాలు ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేస్తూ పండించడం వలన ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడమే కాకుండా మంచి ధరల్లో ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. రైతులు తాము ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ పొందినటువంటి అనుభవాలను అందరితో పంచుకోవడంతో పాటుగా రజిని అనే రైతుకు జాతీయస్థాయి వినూత్న మోడల్ రైతుగా ఆర్ సీ ఓ ఎన్ ఎఫ్ నాగపూర్ నందు అవార్డు



అందజేయడం జరిగిందని ఆమె తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలిపారు.డీపీఎం లక్ష్మా నాయక్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను,మోడల్స్ ,కే ఏ పి మొదలైన అంశాలను క్లుప్తంగా వివరించటం జరిగింది.డీ ఆర్ ఓ సుబ్బారావు ప్రకృతి వ్యవసాయం గురించి,కే ఏ పి సమన్వయ సమావేశాలు జిల్లా,మండల,గ్రామ స్థాయిలో జరిగే విధానాన్ని క్లుప్తంగా వివరించటం జరిగింది.పీడీ డీ ఆర్ డి ఏ నర్సయ్య మహిళా సంఘాల ద్వారా,గ్రామ సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం అమలు జరిగే విధానాన్ని తెలుపుతూ,ప్రకృతి వ్యవసాయ ఉత్పతులు తినటం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిపారు.సెరికల్చర్ కూడా ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేయడం వలన మలబారి బాగా దిగిబడినప్పుడు పట్టు పురుగులను పెంచడంలో మంచి ఫలితాలను ఇస్తుందని రైతులు రజిని,రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు,మండల మహిళ సమైక్య సభ్యురాలు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడండి.

### జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 04:-

మార్చి 8వ తేదిన కోర్టు లలో జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని అందులో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చాంబర్లో జిల్లా లోని డీఎస్పీ లు,సిఐలు,ఎస్ఐల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మార్చి 8,న జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసులను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు.జాతీయ లోక్ అదాలత్లో రాజీ చేయదగిన క్రిమినల్,సివిల్,రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కోర్టు నందు కేసులు పెండింగ్లో ఉన్న కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్లో రాజీద్వారా పరిష్కరించు కొనే విధంగా చర్యలు చేపట్టాలని,కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ,సమయం తగ్గుతుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని వారికీ తెలియజేయాలని సూచించారు.ఇందులో ఎక్కువ కేసులు పరిష్కారానికి చొరవ చూపే సిబ్బందికి ప్రోత్సాహాలు కూడా ఉంటాయని సందర్భంగా ఎస్పీ తెలియజేశారు.ఈ




సమావేశంలో ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి ,డి సిఆర్బి సిఐ శ్రీనివాసులు,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశం

# నిర్వహించిన నిర్వహించిన అధ్యక్షులు అధ్యక్షులుగా కూన చిన్నారావు

జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి ఐక్యత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూన చిన్నారావు

జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఐక్యత ప్రెస్ క్లబ్. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల పాత అధ్యక్షులు ఉదయ రాఘవేంద్రరావుని మరియు కొంతమంది కార్యవర్గ సభ్యులను కొన్ని కారణాలవల్ల తొలగించి కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూనచిన్నారావు. కార్యదర్శిగా పామర్తి మధు. కోశాధికారిగా చిన్నం శెట్టి వెంకట నాగబాబు. ఉపాధ్యక్షులుగా కాంద్రు కోట ఉదయ్ కుమార్. మద్దు రవికుమార్. సహాయ కార్యదర్శిగా మడకం వెంకన్నబాబు. దాది సంటి. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై దాడులను అరికట్టాలని.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వెంటనే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయాల నుంచి ఇంటి వరకు రాత్రిపూట రవాణా సదుపాయం కల్పించాలని



విన్నవించారు. అలాగే ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ విధానం కూడా అమలు చేయాలని తెలిపారు. చిన్న పేపరు పెద్ద పేపర్ అని తేడా లేకుండా.అక్రిడిటెషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో. కార్యవర్గ సభ్యులు.మధు ప్రశాంత్. గోళ్ళ నవీన్ కుమార్. శివశంకర్. కురసం రవి. ఆకుల శ్రీను. నారందిలీప్ కుమార్. తోకల రాంబాబు.అల్లాడి మాధవరావు. బాలిని శివన్నారాయణ. పాల్గొన్నారు,

# ప్రజాభవన్ ముట్టడి కోసం హైదరాబాద్ కు వెళ్తున్న

# అంగన్వాడీ సిబ్బందిని అదుపులోకి తీసుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు

జనసముద్రం రామకృష్ణపూర్ రామకృష్ణాపూర్ పట్టణంలో గల రాజీవ్ చౌక్ బి-జోన్ సెంటర్ లో 11 మంది అంగన్వాడీ సిబ్బంది హైదరాబాద్ లోని ప్రజాభవన్ ముట్టడికి కోసం గుమిగూడి, ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా,వారి చర్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఉన్నందున ముందస్తు చర్యలో భాగంగా వారిని అదుపులోకి తీసుకోని,పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి అండర్ సెక్షన్ 170 అఫ్ బి ఎన్ ఎస్ ప్రకారం కేసు చేయడం జరిగిందని ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.



## పోలీస్ సిబ్బంది సమస్యల

## పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లపుడు కృషి చేస్తుంది:

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 4



మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ,బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్,సాయుధ సిబ్బంది తో (దర్బార్ ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మట్లాడుతూ... పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం నిత్యం వ్యాయామం ,యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. వేసవి తాపానికి సిబ్బంది గురవ్వకుండా బారక్స్ లో ఎయిర్ కూలర్స్, నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తాం అన్నారు. చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు పేరు తీసుకుని రావాలన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్. డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఆర్.ఐలు అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మార్చి5, ప్రారంభమయ్యే

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 4

మహబూబాబాద్ జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,నేటి నుంచి (అనగా) మార్చి 5, ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో సర్వం సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ మంగళవారం అన్నారు, జిల్లాలో (20) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఇంటర్మీడియట్, ఒకేషనల్ కలిపి (9317) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, చీఫ్ సుపర్డెంట్స్ (20)మంది, డిపార్మెంట్ అధికారులు (20) మంది తదితర సిబ్బందితో కలిసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనీ సిద్ధంగా ఉన్నామని చెప్పారు,జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం పట్టణంలోని మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్, లను పరిశీలించారు, క్లాస్ రూమ్లు, పరిసరాలను కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, ల్యాబ్, తదితర గదులను తనిఖీ చేశారు పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్ ఆర్డిఓ కె.కృష్ణవేణి, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ .రవీందర్ రెడ్డి, సంబంధిత విభాగాల సిబ్బంది అందరూ ఉన్నారు.



## లస్మన్నపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి యాగశాల ప్రవేశం

జనసముద్రం న్యూస్:(మార్చ్ 04)హుజురాబాద్/సైదాపూర్ సైదాపూర్ మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో భాగంగా యజ్ఞచార్యులు శేషం వెంకటరమణా చార్యుల ఆధ్వర్యంలో గోపూజ యాగశాల ప్రవేశం,ద్వార తోరణ,ధ్వజ కుంభారాధన,అగ్ని ప్రతిష్ట మూర్తి యాత్ర,మూలమంత్ర జప హవనం, విశేష మన్యు సుక్త హవనం, అఖండ దీపారాధన,ప్రతిష్ట మూర్తులకు పంచగవ్య ప్రాసన నిత్య పూర్ణాహుతి,బలిహరణం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.అంగరంగ వైభవంగా గ్రామంలోని మహిళలు ఉదయాన్నే లేచి ఇంటిని శుభ్రం చేసుకుని నూతన వస్త్రాలు ధరించి పిల్లలు,పెద్దలు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం చేయడం జరిగింది.



## స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న

## మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

## ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 4

మహబూబబాద్ జిల్లా పార్లమెంట్ పరిధిలో కామేపల్లి మండలంలింగాల క్రాస్ రోడ్ వద్ద పాలేరు మాజీ ఎమ్మెల్యే,మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ,రాంరెడ్డి చరణ్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి మూల ,మధుకర్ రెడ్డి ,జూలకంటి సీతారాం రెడ్డి మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి లక్ష్మయ్య ,నియోజకవర్గ నాయకురాలు సుజాత ,మార్కెట్ డైరెక్టర్ భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు...

# ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

## -యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.04)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:-రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.మంగళవారం రోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా మార్చి5 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్.ప్రతీ పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు.విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి.అరగంట కొకసారి బెల్.పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు,ఎలాంటి పరికరాలు అనుమతి లేదు.గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు.ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష.యాదాద్రి భువనగిరి జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు,12,558 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి.విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని,ఇంటర్ పరీక్షలకు మొత్తం 12,558 మంది విద్యార్థులు హాజరు కానుండగా,29 పరీక్షా కేంద్రాలలో,ప్రథమ సంవత్సరం 6208,ద్వితీయ సంవత్సరం 6350మొత్తం 12,558 విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని,ఇందుకు 29 చీఫ్ సూపరెండెంట్లు,29 శాఖల అధికారులు,ఫ్లయింగ్ ,సిట్టింగ్ స్క్వాడ్స్ లను నియమించడం జరిగిందన్నారు.పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానుకూలంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని,నిరంతర విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరేలా చర్యలు చేపట్టాలని,పోస్టల్ అధికారులు ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తరలించాలని,పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,సెల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల లో అనుమతి లేదని స్పష్టం చేశారు.పరీక్ష వ్రాసే సమయంలో అరగంట కొకసారి బెల్ మోగుతుందని,పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని,144 సెక్షన్ అమలు,పోలీస్ బందోబస్తు,తదితర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడం,ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి,ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలను నియమిస్తూ ఫస్ట్ ఎయిడ్ కిట్ తో అందుబాటులో ఉండాలని,కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని,ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని,అల్ ది బెస్ట్ తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఇంటర్మీడియట్ విద్యాధికారి,రమణి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

## పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 4

మహబూబాబాద్ జిల్లాలో పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి.రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా ప్రతి పరీక్షా కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సాగేలా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు.త్రాగునీరు, శుభ్రమైన వాష్ రూమ్‌లు అత్యవసరం.ఈ వేసవి కాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సదుపాయం తప్పనిసరిగా ఉండాలని బానోత్ దేవేందర్ అన్నారు. అంతేగాక, చాలా పరీక్షా కేంద్రాల్లో వాష్‌రూమ్‌లు అందుబాటులో లేకపోవడం, ఉన్నవి శుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒక నిమిషం ఆలస్యం నిబంధనను ఎత్తివేయాలి.ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం, పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను హాల్‌లోకి అనుమతించడం లేదు. అయితే, రవాణా సమస్యలు, అనుకోని పరిస్థితుల వల్ల కొన్ని సార్లు విద్యార్థులు కొంత ఆలస్యంగా పరీక్షా కేంద్రాలకు చేరుకుంటున్నారు. ఇలాంటి విద్యార్థులకు పరీక్ష రాసే అవకాశం లేకపోవడం అన్యాయమని, కనీసం 15 నిమిషాల సడలింపు ఇవ్వాలని ఆయన సూచించారు.విద్యార్థుల ప్రయాణ సౌకర్యం %-% అదనపు బస్సుల ఏర్పాటు అవసరం. పిడిఎస్యు దేవేందర్గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల నుండి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన బానోత్ దేవేందర్ అన్నారు. కొంతమంది విద్యార్థులు ఆటోలు లేదా ఇతర ప్రైవేట్ వాహనాలను వినియోగించుకోలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో, పరీక్ష సమయానికి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని, గ్రామాల నుండి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలి. పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ఎండలు ఎక్కువగా ఉండటంతో విద్యార్థులకు అస్వస్థత కలిగే అవకాశం ఉంది. కొన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు చాకచక్యంగా పరీక్షలు రాయలేని పరిస్థితులు తలెత్తుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్యుడిని నియమించాలి. అలాగే, అత్యవసర పరిస్థితులలో ఉపయోగించేందుకు ప్రథమ చికిత్స సదుపాయం కూడా కల్పించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన బానోత్ దేవేందర్ విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.ఈ అంశాలన్నింటిపై ప్రభుత్వం గంభీరంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా నిర్వహణ పకడ్బందీగా సాగేలా చూడాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ కోరారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు సహాయపడేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాలపై పర్యవేక్షణను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలిఇంటర్మీడియట్ పరీక్షలు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే కీలక దశ. తగిన మౌలిక సదుపాయాలు లేకపోతే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. కావున విద్యార్థులకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, వినేష్, రెడ్డి, ప్రేమ్, సందీప్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# బేస్ బాల్ క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి.4మహబూబాబాద్ జిల్లా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు జరిగిన ఐదవ రాష్ట్రస్థాయి బేస్ బాల్ సబ్ జూనియర్ బాల బాలికల పోటీల్లో రాష్ట్రస్థాయి లో రన్నర్స్ గా నిలిచిన బాలుర జట్టును మంగళవారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మచారి అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో సీనియర్ బేస్ బాల్ పోటీల్లో కూడా మూడో స్థానం సాధించారని, ఇప్పుడు సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ప్రథమ స్థానంలో నిలిచి మహబూబాబాద్ జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బెస్ట్ పిక్చర్ గా అవార్డు అందుకున్న కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి పరమేష్ ను, జిల్లా బేస్బాల్ క్రీడాకారులను పథకాలు సాధించేలా ప్రోత్సహిస్తున్న మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీని ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ అభినందించారు. ఇంకా మరెన్నో పథకాలు సాధించేలా నిత్య సాధన చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ సూచించారు. క్రీడాకారులను, జిల్లా అసోసియేషన్ ను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బేస్ బాల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్, డివైఎస్ఓ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.







# ఎల్లమ్మ తల్లి పండుగ పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యషీల్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.04)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం కునూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ కార్యకర్త బుగ్గ కనకరాజు స్వగృహంలో ఎల్లమ్మ తల్లి పండుగ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్.అనంతరం వారికి కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించారు.పిలవగానే వచ్చినందుకు యషీల్ గౌడ్ కి కనకరాజు వారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్,మండలం యూత్ నాయకులు ముల్లె నాగేంద్ర బాబు,గ్రామశాఖ యూత్ అధ్యక్షులు గుండ్ల భాను ప్రసాద్,పార్టీ కార్యకర్తలు బుగ్గ ఎమేష్,ఎల్లేష్,రమేశ్,ఎల్లయ్య మరియు తధితరులు పాల్గొన్నారు.





# బిజెపి గెలుపు ద్వారానే టీచర్లకు, పట్టభద్రులకు న్యాయం-కొమ్మిడి మహిపాల్ రెడ్డి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య విజయం చరిత్రాత్మకం

## బిజెపికి పెరుగుతున్న ఆదరణ

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.04) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్:-తెలంగాణలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం సాధించిన సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించి టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా మోదీ నాయకత్వంపై విశ్వాసంతో ఉపాధ్యాయులు మల్క కొమరయ్య కు ఓట్లు వేసి గెలిపించారని.మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి చరిత్ర సృష్టించారన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ కూడా బీజేపీ బలపర్చిన అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేసి ఓటు వేసిన టీచర్లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు పల్లె మధు కోటేశ్వర్,కొమ్మిడి దామోదర్ రెడ్డి,పల్లె ఆంజనేయులు,నరసింహారెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,మాధవి,కట్ట మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ యువ మోర్చా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్,కోటేశ్వర్,చేలక శ్రీధర్,బూత్ అధ్యక్షులు మమతా శర్మ,హర్ష,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం, రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదు బాధ లేదు




వనపర్తి మార్చి 4 జిల్లా ప్రతినిధి (జన సముద్రం): ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు ఏ కారణం చేత మరణించిన రూ.5 లక్షల పరిహారం అందించే పథకం రైతుబీమా రైతు చనిపోయిన ఏడు పనిదినాలలో రైతు కుటుంబానికి పరిహారం అందేది. ప్రపంచంలోనే అత్యుత్తమ పథకాలలో ఒకటి రైతుబీమా, రైతుబంధు అని యూఎన్ఓ కు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించింది రైతుబీమా పథకం ప్రవేశపెట్టిన తరువాత 4-డిసెంబర్-2023 బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు రాష్ట్రంలో 1,18,197 మంది రైతులు మరణించగా రూ.5,909.85 కోట్లు ఆ రైతు కుటుంబాలకు పరిహారంగా అందించడం జరిగింది రైతుబీమా పథకం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6122.65 కోట్లు ఎల్ఐసీ కి ప్రీమియంగా చెల్లించింది. ఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేల పై చిలుకు కుటుంబాల పరిహారం పెండింగులో ఉన్నాయి. 440కి పైగా రైతులు 15 నెలల రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కరెంట్ రాదు, నీళ్లు రావు, రైతుబంధు రాదు, రైతుభీమా ప్రీమియం చెల్లించరు. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిస్తున్నది. కాంగ్రెస్ అభయహస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదు. అసైన్డ్ పోడు భూములకు పట్టాభూములతో సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదు ప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతుభరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది .. మూడెకరాల వరకు రైతులకు కూడా రైతుభరోసా నిధులు పడలేదు మూడెకరాల వరకు రైతుభరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాలని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారు. పది వేల కోట్లు తెచ్చిన ప్రభుత్వానికి రూ.750 కోట్లు రైతుభీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడం లేదు ఇది రైతు అనుకూల ప్రభుత్వమా రైతుబీమాను ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నం చేస్తుంది. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరంటు లేక రైతుల పొలాలు ఎందుతున్నాయి. పశువులకు మేతగా మారుతున్నాయి. రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి దాని మీద సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయింది. రాష్ట్ర ప్రభుత్వ అన్ని వైఫల్యాలకు కారణం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుంది. రైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారితో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారు. మరి నీటికి, కరంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లు ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు ఇరిగేషన్, వ్యవసాయ, విద్యుత్ శాఖా మంత్రులు ధైర్యం ఉంటే పంటలు ఎండుతున్న రైతుల పొలాల వద్దకు వెళ్లి రైతులను కలవాలి రాష్ట్రంలో ఎక్కడా పంటలు ఎండడం లేదని ధైర్యం ఉంటే ప్రభుత్వం ప్రకటించాలి. కష్టపడి సాగు చేసే రైతులు తమ పంటలను ఊరికెనే పశువులకు వదిలేస్తారా రోజూ అబద్దాలతో కూడిన రాజకీయాలు చేయడం తప్ప ప్రభుత్వానిక ఏమీ పట్టడం లేదు రాష్ట్ర జనాభాలో 50 నుండి 60 శాతం ఉండే రైతులు, రైతుకూలీలు, దాని అనుబంధ రకాల ప్రజలు జీవించే వ్యవసాయరంగం గురించి పట్టించుకోకుంటే ఈ ప్రభుత్వం దేని గురించి పట్టించుకుంటుంది. రాష్ట్రంలో పుష్కలంగా నీళ్లు, వర్షాలు ఉన్నా దానిని నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైంది. కరంటు, సాగునీటి కష్టాల కారణంగా రైతుభరోసా ఇవ్వని కారణంగా రైతులు రాష్ట్రంలో ఆందోళనలో ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మంత్రులు రైతుల వద్దకు వెళ్లి భరోసా కల్పించాలి. ఆత్మహత్యలు చేసుకోవద్దని ధైర్యం కల్పించాలి. తుంగతుర్తి సూర్యాపేటలకు 300 కిలోమీటర్ల దూరం కాళేశ్వరం నీళ్లను తీసుకువచ్చి బీఆర్ఎస్ హయాంలో పంటలు పండించారు. గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. వ్యవసాయరంగాన్ని ఎంతో బాధ్యతతో కేసీఆర్ పాలనలో ముందుకు తీసుకెళ్లాం. రైతాంగం బాధలను దిగమింగాలి కానీ ఆత్మహత్యలకు పాల్పడవద్దని వేడుకుంటున్నాం మిమ్మల్ని మీరు శిక్షించుకోవద్దని ముకుళిత హస్తాలతో కోరుతున్నాం ప్రాధేయపడుతున్నాం. వేచి ఉండండి. సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వాన్ని శిక్షించండి ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల, వ్యవసాయం పట్ల బాధ్యత లేదు. బాధ లేదు రైతు, వ్యవసాయ అనుకూల విధానాలు, పథకాల అమల్లో కాంగ్రెస్ విఫలం. వరంగల్ డిక్లరేషన్ అమలు చేస్తామని రాహుల్ సమక్షంలో ప్రకటించిన కాంగ్రెస్ దానిని అమలు చేయకుండా మోసం చేస్తుంది. తెలంగాణ భవన్'లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 05,మార్చి,2025

# నూతన వధువును ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 4

మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ మేనకోడలు,మెరుగు రమేష్ గౌడ్-భాగ్యమ్మ గార్ల కుమార్తె నూతన వధువు రమ్యశ్రీ ను ఆశీర్వదించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనీయకుల రామారావు,కాంగ్రెస్ నాయకులు వెంకట్ లాల్,వెంకట్ రామయ్య,వెంకట రెడ్డి, భదవత్ రవి,వెంకట్ రెడ్డి,గూగులోత్ శ్రీను,పృధ్వీ,చిలక బాబు,మండ రాము, వాంకుడోత్ సురేందర్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు



కళావతి తదితరులు పాల్గొన్నారు

# రామిడి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.04)

జనసముద్రం న్యూస్ మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామిడి శశిధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్,మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ)మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి పలువురు నాయకులు రామిడి శశిధర్ రెడ్డిని శాలువాలతో సత్కరించి,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ధర్మకర్తలు వలందాస్ మురళి గౌడ్,తూంకుంట జగదీశ్ గౌడ్,శామీర్ పేట



మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేశ్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శేశాంత్ (బన్నీ),కట్ట శ్రీకాంత్ రెడ్డి ,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 73వ బ్రాంచ్ ను ప్రారంభించిన జోనల్ మేనేజర్ జిడిఎస్ ప్రసాద్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా,జనసముద్రం న్యూస్ (మార్చి.04)

ఘట్కేసర్ మున్సిపాలిటీ పరది శివారెడ్డి గూడలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నూతన బ్రాంచ్ ని ప్రారంభించిన జోనల్ మేనేజర్ జిడిఎస్ ప్రసాద్.హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 73 వ బ్రాంచ్ ని ఘనంగా ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘట్కేసర్ లో 73వ బ్రాంచ్ నిప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.మా బ్యాంకు మిగతా బ్యాంకుల కంటే నాణ్యమైన సేవలు అందిస్తూన్నమని ఘట్కేసర్ పరిసర ప్రాంత ప్రజలుకస్టమర్స్అందరూమాసేవలువినియోగించుకోవాలని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ హరికృష్ణ బ్రాంచ్ మేనేజర్ యాకూబ్ రావ్,క్యాషర్ అఖిల,ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు కొమ్మిడి మైపాల్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు నరసింహారెడ్డి గడిల సంజీవరెడ్డి,కస్టమర్లు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

జనసముద్రం న్యూస్ భీమారం మార్చి 4:

ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని భీమారం ఎస్సై కే శ్వేత అన్నారు, ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు,

మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మద్దికల్ వద్దరెండు ఆటోలు ఢీకొనడం జరిగిందన్నారు ,

ఆటో డ్రైవర్లు వాహనాలను పరిమిత వేగంతో నడపాలని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకూడదని , ఆటోలకు సంబంధించిన పేపర్స్ ఉంచుకోవాలని, మద్యం తాగి ఆటో నడపకూడదని సకాలంలో వాహనాలకు ఇన్సూరెన్స్



చేపించుకోవాలనితద్వారాఅనుకోనిప్రమాదాలుఎదురైనప్పుడుఉపయోగపడుతుందన్నారు,వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు

# డి టి ఎఫ్ గంగారం నూతన మండల శాఖ ఎన్నిక



మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం మార్చి 4 :

గంగారం మండల కేంద్రములోని జీపీఎస్ రేపల్లేవాడ పాఠశాలలో ముడిగా రాంచందర్ అధ్యక్షతన డి టి ఎఫ్ గంగారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ హాజరైనారు.డి టీ ఎఫ్ గంగారం నూతన మండల అధ్యక్షులుగా ముడిగ రాంచందర్ ప్రధాన కార్యదర్శి గా మోకాళ్ళ సమ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డి ఎ లను చెల్లించాలని మరియు పీఆర్సీ నివేదికను తెప్పించుకొని త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇటీవల కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చిన యు పీ ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి యస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.నూతన కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షులుగా సి ఎచ్చు.నాగేశ్వర్ రావు వి.చంద్రకళ.

కార్యదర్శులుగా బి.శ్రీనివాస్ పి.రజిత ఎమ్.సుధాకర్.జిల్లా కౌన్సిలర్లు గా ఎస్.నరసింహ రావు బి.సుజాత ఆడిట్ కమిటీకన్వీనర్ గా బి.రమేష్ మెంబర్లు గా ఇ.సారంగపాణి జి.లక్ష్మయ్య లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఉపాధ్యక్షులు డి.సుధాకర్ ఎమ్.రాజ్ కు టి.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.04)

జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి:-ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 5వ తేదీ నుండి జరగనున్నందున పరీక్షల కోసం ఏర్పాట్లను పూర్తి చేశారు.మంగళవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఆదర్శ కళాశాలల్లో విద్యార్థుల హాల్ టికెట్ల నెంబర్లను క్రమ సంఖ్య వారిగా వేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం(51009)లో262 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. వీరిలో విద్యార్థులు105 మంది,157 మంది విద్యార్థినీలు పరీక్ష రాయనున్నారు.ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రం(51019)లో 309 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.వీరిలో విద్యార్థులు117 మంది,విద్యార్థినీలు192 మంది పరీక్షలు రాయనున్నారని చీఫ్ సూపరింటెండెంట్ లు వి.జ్యోతి,ఎన్.నవీన్ కుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్(మార్చి.04)

బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులుపాండాలశంకర్ గౌడ్, రమేష్ గౌడ్ ల తల్లి మరణించడంతో మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించినకాంగ్రెస్పార్టీజిల్లానాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించినారు.

# అహిల్య నారి శక్తి అవార్డు కు ఎంపికయినా సానీక్ష ఫౌండేషన్ సభ్యులు



జనసముద్రం చిన్న శంకరంపేట మండలం
మార్చి 4 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలంలో సానీక్ష ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్యం, ఉపాధి, పర్యావరణ పరిరక్షణ, ప్రతిరోజు గ్రామీణ పిల్లలకు ట్యూషన్ మరియు నిరుపేదలకు గుండె సంబంధిత ఆపరేషన్ లు ఉచితంగా చేయించడానికి అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు ఖాజాపూర్ తండా కు చెందిన ధనావత్ స్వరూప మరియు చందాపూర్ గ్రామనికి చెందిన తలారి స్వాతి అహిల్య నారి శక్తి అవార్డు కు ఎన్నికయినారు. ఈ అవార్డు ను మహిళలా దినోత్సవం రోజునా హైదరాబాద్ లొ జరిగే కార్యక్రమం లొ అహిల్య ఉమెన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. పూనమ్ నోముల్వార్ మరియు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందుకోబోతున్నారు.

అవార్డు అందుకోబోతున్న స్వరూప, స్వాతి, ప్రత్యేషా లను ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా శివ అభినందించారు.

# నీటి సమస్య తలెత్త కూడా చూసుకోవాలి



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 4:

మెదక్ జిల్లా గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ ఎల్లయ్య తెలిపారు.

మంగళవారం చిన్న శంకరం పేట లోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవాలని, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎంపీడీవో దామోదర్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# లోక్ అదాలత్ వినియోగించుకోండి

జనసముద్రం న్యూస్ భీమారం మార్చి 4:

భీమారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో రుణాలు తీసుకొని చెల్లించని మొండి బకాయిదారులు ఈనెల 8న శనివారం రోజున జరిగే లోక్ అదాలత్ ను వినియోగించుకొని (వన్ టైం సెటిల్మెంట్) 2024-2025 చేసుకొని రుణ విముక్తులు కావాలని భీమారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్య నిర్వాహణ అధికారి జి. సుబ్బారెడ్డి తెలిపారు, భీమారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్య నిర్వహణ అధికారి జి, సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈనెల 8న జరిగే లోక్ అదాలత్ త్ లో అర్హులైన మొండిబకాయి దారులు పూర్తి సమాచారం కొరకు నేరుగా బ్యాంకు ను సంప్రదించాలని, పంట రుణాలు తీసుకున్న రైతు ఖాతాదారులు సకాలంలో చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని, సంవత్సరం లోపు క్రాప్ రెన్యువల్ చేసుకున్న రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ రాయితీకి అర్హులు అవుతారని, రైతు ఖాతాదారులు బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు

# జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి


## టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి..04)
జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య,ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున యాదగిరిగుట్ట మండల కేంద్రంలో టీజేయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వార మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్రగ్రెషియో ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా అధికార ప్రదినిది ఆరుట్ల కిషోర్ కుమార్,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు చీమ్మని రాజు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు అందించే సాంబారులో పురుగులు



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట
మండలం మార్చి 4 మెదక్ జిల్లా

చిన్న శంకరం పేట మండలం ఎస్ కొండాపూర్ లోని అంగన్వాడి సెక్టార్ 2 కేంద్రంలో గర్భిణీలకు అందించి సాంబారులో పురుగులు రావడంతో వారు ఆందోళన వ్యక్తం చేశారు. పురుగుల సాంబారు తింటే పుట్టబోయే శిశువుకి ఏమైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ఈ విషయ మై ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మకు పలుమార్లుఫోన్చేసినప్పటికీ ఆమె స్పందించలేదు.




# మార్చి 7న పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఎంపీడీవో కార్యాలయం ముట్టడి

## -తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.04) జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాష్ట్ర పిలుపులో భాగంగా రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం గ్రామ పంచాయితీ సిబ్బందికి ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని,వేతనాల చెల్లింపుకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని,బకాయి వేతనాలను తక్షణమే అందించాలని ఎస్టీలలో నిలిచిన బకాయి వేతనాలను తక్షణమే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని,
ఎండలుతీవ్రతరంఅవుతున్న నేపథ్యంలో పంచాయతీ కార్మికులకు ఒక్క పూట పని కల్పించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వివిధ మండలాల నుండి వచ్చిన ప్రతినిధి లతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి,పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారి డిపిఓ కి సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సేవలందిస్తున్న పంచాయితీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రకటన చేయడంతో పంచాయితీ కార్మికుల కుటుంబాలలో ఈ ప్రకటన ఆనందోత్సాహాన్ని నింపింది.కాని ప్రభుత్వం 2025 జనవరి 1 నుండి కార్మికుల వేతనాలను చెల్లిస్తామని



ఇచ్చిన హామీ ప్రకారం కార్మికుల వేతనాలు చెల్లించలేదు. 2 నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో కార్మికులు నిరాశకు గురౌతున్నారు.ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పంచాయితీ కార్మికులవేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన యాదాద్రి జిల్లా సిఐటియు అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ కార్మికుల బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని,ఎస్టి ఓలలో నిలిచిపోయిన కార్మికుల వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి.రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పంచాయతీ కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఒక్క పూట పని కల్పించాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పైన తెలియపరచిన సమస్యలను కలెక్టర్ కి విన్నవించి హాజరైన ప్రతినిధుల బృందం సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యాదాద్రి జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,సిఐటియు ఆలేరు మండల కార్యదర్శి రమేష్,తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ మరియు యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల్ల గణపత్ రెడ్డి,యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద యాదగిరి,స్వామి,
బాలరాజు,బాబు,అయిలయ్య,శ్రీనివాస్,నాగరాజు,మహేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకుంటే మార్చి ఏడో తేదీన మండల కేంద్రాలలోని ఎంపీడీవో ఆఫీసుల ముందు ధర్నాలనుచేపడతామనిఅయినాసమస్యపరిష్కరించకుంటే కలెక్టరేట్ల ముట్టడి చేపడుతామని జిల్లా నాయకత్వం ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న:-మాజీ ఎమ్మెల్యే





జనసముద్రం న్యూస్ మార్చి 04: డిండి :- నల్లగొండ జిల్లా డిండి మండలం దాసరి నెమలిపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని,శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామిఅనుగ్రహంపొందాలని,దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు.
అనంతరం రవీంద్ర కుమార్ ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు,మాజీ కో ఆప్షన్ మెంబర్ జహంగీర్,మాజీ సర్పంచ్ రామచంద్రం,గంగిడి నరేందర్ రెడ్డి,గంగిడి కొండల్రెడ్డి పసునూరి వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, కామోజు నరేష్,గాండూరి లక్ష్మణ్, మసూన్ తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ ఆటో డ్రైవర్ల వెల్ఫేర్ సొసైటీ ఏకగ్రీవ కమిటీ ఎన్నిక.



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో
జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ భువనగిరి అధ్యక్షులు గాయపాక పరమేశ్వర్ ఆధ్వర్యంల స్థానిక రహదారి బంగ్లాలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశంలో అధ్యక్షుడు గాయపాక పరమేశ్వర్ గతంలో ఉన్న పాలకవర్గంను పూర్తిగా రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం గౌరవ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కొత్త కమిటీకి సీనియర్ న్యాయవాది నాగారం అంజయ్యను లీగల్ అడ్వైజర్ గా ఎన్నుకున్నార్ ముఖ్యఅతిదులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, రిటైర్డ్ ఎంఈఓ బండారు రవి వర్ధన్, పడిగల ప్రదీప్ హాజరయ్యారు కొత్త కమిటీ అధ్యక్షులు గాయపాక పరమేశ్వర్, ఉపాధ్యక్షులు తూముకుంట వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి సంతోష్ కుమార్, కోశాధికారి పాదం రమేష్, సహాయ కార్యదర్శి కట్ల కిషన్, కరకాల నరేష్, మంద వెంకటేశం, సంఘ సభ్యులుఎండిచాంద్, ఎండి ఉస్మాన్, గుగ్గిళ్ళ వెంకటేశం, మంద గోవిందరాజులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఆటో డ్రైవర్స్ కు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పలు కీలక అంశాలపై చర్చ జరిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలువు బిజెపి నాయకులు బాలసంచ పేల్చి హర్షం వ్యక్తం చేశారు.





జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి – భారతీయ జనతా పార్టీ పట్టణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపొందినఅధ్యక్షులు రత్నపురం బలరాం గారి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపొందిన సందర్భంగా స్థానిక వినాయక చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది.

ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్, నిజాంబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రత్యర్థులపై మల్క కొమరయ్య గారు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుపొందడంచాలాసంతోషకరమని ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఈ గెలుపు రాబోయే స్థానిక ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా, పట్నం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ నరాల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల బిక్షపతి కాదురి అచ్చయ్య, వైజయంతి,పట్నం కపిల్, జనగాం నరసింహాచారి,md మహమూద్, ఎంగిలి లక్ష్మణ్,యటా వెంకట్,ఎదగని సంతోష్ ,ఉడుత భాస్కర్, రత్నపుర శ్రీశైలం, రాళ్లబండి కృష్ణాచారి ,మట్ట వేణుగోపాల్ , నాగెల్లి శ్రీనివాస్, గౌతి రాజేష్, కొల్లోజు సతీష్, తాడూరి బాల శంకర్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్, రావుల సంతోష్, తిరుమలేష్,అశోక్, తుమ్మల నాగేష్, నరాల రమేష్,వాస నర్సింగ్, బోడ స్వామి,బుగ్గ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.04)
భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ద్వవింశతి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నాడు వైభవంగా ప్రారంభమయ్యాయి.
బ్రహ్మోత్సవాంగస్నపనం,పుణ్యాహవాచనం,క్షీరాభిషేకం, సహస్రనామార్చన,విశ్వక్సేనారాధన,రుత్విగ్వరనము, మృత్సం గ్రహణము,అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.
అనంతరం పాండురంగారెడ్డి స్వరూప దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ



నిర్మాణ కర్తలు కోట పుష్పలత మల్లారెడ్డి,గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేదీప్య లో స్వాపరి పాలన దినోత్సవ వేడుకలు





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
దేదీప్య లో స్వపరి పాలన స్థానిక దేదీప్య హై స్కూల్లో స్వాపరి పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ ప్రత్యేక సందర్భంలో, మా విద్యార్థులు ప్రిన్సిపాల్ గా ఈరం తబస్సుం వైస్ ప్రిన్సిపాల్ గా అఖిల డాక్టర్ గా యం ఏ రయ్యాన్ ,యం ఈ ఓ బాల మల్లేష్ డిఈఓగా వైశాలి అడిషనల్ కలెక్టర్ గా వైష్ణవి కలెక్టర్ గా ముస్కాన్ విద్యాశాఖ మంత్రిగా వాణిశ్రీ పాత్రలు పోషించారు
ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీ టి. శేషగిరిరావు గారు మాట్లాడుతూ,
'ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను అలవర్చటమే కాకుండా, సమాజ సేవలో వారి బాధ్యతను అర్థం చేసుకునేలా చేస్తాయి" అని పేర్కొన్నారు. డైరెక్టర్ శ్రీ రంగారావు గారు మాట్లాడుతూ, "విద్యార్థులు భవిష్యత్తులో సమాజాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలంటే, చిన్న వయస్సులోనేవారిసామర్థ్యాలనుమెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సెల్ఫ్ గవర్నమెంట్ డే ద్వారా విద్యార్థులు నిబద్ధత, క్రమశిక్షణ, సమర్థత వంటి విలువలను అభ్యసిస్తారు" అని అన్నారు.
,ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

# తాగునీటి సమస్య పరిష్కరించాలని రోడ్డెక్కిన మహిళలు



యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.04)
భువనగిరి మండలం హన్మాపూర్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు ఆరోపించారు.
భువనగిరి జగదేవ్ పూర్ ప్రధాన రహదారిలోని హన్మాపూర్ చౌరస్తా వద్ద మహిళలు కాలి బిందెలు పట్టుకొని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.
తమ సమస్యలను పట్టించుకోవాలని కోరారు.
మహిళలు రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ఏర్పడింది. తాగునీటిఎద్దడితీవ్రతను అరికట్టలేక పోతున్నారని వారు మండిపడ్డారు.

# తెలంగాణ రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని,

## సీ .ఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి వినతి

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మార్చి 4
మహబూబబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ 01-09-2004 తరువాత నియామకమైన వారందరికీపాతపెన్షన్ విధానాన్ని అమలుపరచాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి ,సమస్యను పరిష్కారం కోసం కృషి చేయాలని, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు.

తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్, స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం జాతీయ కమిటీ సభ్యులు మల్ రెడ్డి రాజశేఖర్ లు, వేం నరేందర్ రెడ్డిని కలుసుకున్న వారిలో ఉన్నారు. సోమవారం సాయంత్రం ఆయన నివాస గృహంలో కలుసుకొని సమస్యలపై ఏ కౌరవు పెట్టారు. దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచేందుకు, జరుగుచున్న పోరాటాలలో భాగంగాతెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నీ ఇందిరా పార్కు నందు 02-03-2025 రోజున పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని యుద్ధ బేరి ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచి,నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడ 01-09-2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచి ఉద్యోగుల కుటుంబాల్లో ఆత్మస్థైర్యాన్ని, నింపేందుకు గా ను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి సమస్య పరిష్కార కోసం కృషి చేయాలని వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం



నరేందర్ రెడ్డికి ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు.

# ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన

## రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చ్ 04 ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్రచంద్రశేఖర్ తెలిపారు. రాబోవు తరాలకు చదువు ఎంతో ప్రాముఖ్యతమైనదని వారు తెలియజేశారు ప్రతి విద్యార్థి ఎలాంటి చదువు అయినా కళాశాలల నుండే అత్యున్నత స్థాయికి వెళ్లేలా ఉపయోగపడుతుందని అన్నారు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు వెళుతున్న వారు పరీక్ష కేంద్రాలలో పరీక్ష సమయానికి ముందే చేరుకొని అందునా తన చదువును పూర్తి చేయాలని వారు అన్నారు.



94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com